# TELUGU COMMUNITY ASSOCIATION

# తెలుగు జనసంఘం

(Formerly Andhra Social & Cultural Organisation)
Established 1974. Charity Registration No: 1115907 Religious Worship No. 77711
Andhra Bhavan, 28 St Mary's Street, Preston, Lancashire, PR1 5LN, UK
Tel No. 01772 798512 www.venkateswara.co.uk info@venkateswara.co.uk

శ్రీరస్తు. శుభమస్తు. అవిఘ్నమస్తు ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

ప్రెస్టన్ తెలుగు జనసంఘం జూలై 2025 వార్తా పత్రిక

## 6.07.2025 వ తేదీ ఆదివారం తొలి ఏకాదశి పండగలు ప్రారంభం అవుతాయి

**గురుపౌర్ణమి** 10.07.2025 వ తారీకు గురువారం సందర్భంగా ఆ రోజు ఉదయం 11 గంటలకి సాయి బాబా వారికి అభిషేకం హారతులు జరుగును

జూలై 19 న 3 వ శనివారం ఉదయం 11.25 నిమిషములకు ప్రత్యేక సుప్రభాత సేవ జరుగును అనంతరం భోజన ప్రసాదం ఏర్పర్చినాము భక్తులు అందరికీ స్వాగతం

**మాస శివరాత్రి** 23.07.2025 బుధవారం రోజు శివునికి అభిషేకం చెయ్యబడును భక్తులు పాల్గొనవచ్చును

**వరలక్ష్మి వ్రతం** 08.08.2025 శ్రావణ శుక్రవారం వివరాలకు పూజారి గారిని సంప్రదించవలెను పూజారి గారి number 07597021071

**రాఖీ పౌర్ణమి శ్రావణ పౌర్ణమి** 09.08.2025 శనివారం

**శ్రీకృష్ణాష్టమి** 16.08.2025 అలాగే 3 వ శనివారం ఆరోజున మన దేవాలయములో 11.25 నిమిషాలకి వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక సుప్రభాత సేవ అనంతరం కృష్ణుడికి పూజలు అనంతరం భోజనములు ఏర్పర్చినాము అనంతరం పెరుగుముంత కట్టడం మ్యూజికల్ కుర్చీలాట ఫాన్సీ దుస్తులు కాంపిటేషన్ జరపబడును ఆసక్తిగలవారు పాల్గొనవచ్చు భక్తులు అందరికీ స్వాగతం.

**మాస శివరాత్రి** 21.08.2025 శివునికి అభిషేకం జరుగును ..

**వినాయక చవితి** 27.08.2025 బుధవారం గణపతి నవరాత్రులు ప్రారంభం ఈ తొమ్మిది రోజులు మీ గోత్రనామాలతో పూజ చేయించుకోవచ్చు లేదా ఉద్యోగ రీత్య రాలేనివారు గోత్ర నామాలు ఇచ్చి చెయ్యమని చెప్పవచ్చును గుడికి టిక్కెటు తొమ్మిది రోజులకి members కి కేవలం 10 పౌండ్లు మాత్రమే non మెంబర్స్ కి 20 పౌండ్లు

గణపతి హోమాలు చేయించుకునేవారు పూజారిగారిని సంప్రదించండి పూజారి number 07597021071 .

20.09.2025 3వ శనివారం ఉదయం 11.25 గంటలకు స్వామివారికి ప్రత్యేక సుప్రభాత సేవ జరుగుతుంది అదే రోజు **మాస శివరాత్రి** శివునికి అభిషేకం జరిగుతుంది ..

**దేవి నవరాత్రులు ప్రారంభం** 22.09.2025 ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి ఈ తొమ్మిది రోజులు మీ గోత్రనామాలతో అమ్మవారికి కుంకుమ పూజలు చేయించుకోవచ్చు లేదా ఉద్యోగ రీత్యా రాలేనివారు గోత్రనామాలు ఇచ్చి చెయ్యమని చెప్పవచ్చు గుడికి టిక్కెట్ తొమ్మిది రోజులకి members 10 పౌండ్లు నాన్ members కి 20పౌండ్లు

హోమాలు చేయించుకునే వారు పూజారి గారిని సంప్రదించగలరు ఉదయం సాయంత్రం ప్రతి రోజు కుంకుమ పూజలు జరుగును

29.09.2025 సోమవారం మూల నక్షత్రం **సరస్వతి పూజ** విద్యార్థులు తప్పక పూజ చేయించుకోవాలి ..

30.09.2025 మంగళవారం **దుర్గాష్టమి**

1.10.2025 బుధవారం **మహర్నవమి**

**విజయదశమి** 2.10.2025 గురువారం ఆ రోజు మన గుడిలో సాయంత్రం 5 .30 నిమిషాలకు శమీ పూజ జరుగును అనంతరం లక్కీ లడ్డూ వేలంపాట జరుగును అనంతరం తీర్థ ప్రసాదములు జరుగును ...

అట్లతద్ది 09.10.2025 గురువారం

# TELUGU COMMUNITY ASSOCIATION
# తెలుగు జనసంఘం

(Formerly Andhra Social & Cultural Organisation)
Established 1974. Charity Registration No: 1115907 Religious Worship No. 77711
Andhra Bhavan, 28 St Mary’s Street, Preston, Lancashire, PR1 5LN, UK
Tel No. 01772 798512 www.venkateswara.co.uk info@venkateswara.co.uk


18.10.2025 3 వ శనివారం ఉదయం 11.25 గంటలకు స్వామివారికి ప్రత్యేక సుప్రభాత సేవ జరుగుతుంది అనంతరం భోజన ప్రసాదం ఏర్పరచినాము
**మాస శివరాత్రి** 19.10.2025 ఆదివారం శివునికి అభిషేకం చేస్తారు భక్తులు పాల్గొనవచ్చు

**దీపావళి** 20.10.2025 సోమవారం దీపావళి అమావాస్య. మన అందరికి వీలుకలిగేలా ఈ దీపావళి పండుగను ఆదివారం సాయంత్రం 21-10-2025న జరుపడానికి నిర్ణయించినాము. బాణాసంచా కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు లక్ష్మి పూజా తీర్థ ప్రసాదములు అనంతరం బాణసంచా ప్రారంభమవుతుంది పాల్గొనే వారు తమ బాణాసంచాలను తామే తెచ్చుకోవాలి.

22.10.2025 మంగళవారం కార్తీకమాసం ప్రారంభం ఆకాశ దీపం మొదలగును ఈ నెలంతా సాయంత్రం ఆకాశ దీపం గుడిలో వెలిగిస్తారు

**నాగుల చవితి** 25.10.2025 ఆరోజు ఉదయం సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం జరుగును

02.11.2025 ఆదివారం క్షీరాబ్ది ద్వాదశి తులసిమొక్కకి పూజ చేసి దీపారాధన చెయ్యడం మంచిది
05.11.2025 బుధవారం కార్తీక పౌర్ణమి జ్వాలాతోరణం కేదారేశ్వర స్వామి వ్రతాలు
15.11.2025 3 వ శనివారం అలాగే ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉదయం 9 గంటలకి వేంకటేశ్వరస్వామికి సుప్రభాతసేవ అనంతరం **సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు** జరుగును ఆసక్తిగలవారు పూజారి గారిని సంప్రదించండి అనంతరం భోజన ప్రసాదం ఏర్పర్చినాము పూజారి phone నంబర్ 07597021071
**మాస శివరాత్రి** 18.11.2025 మంగళవారము శివునికి అభిషేకం చేస్తారు

**పోలిస్వర్గం** 21.11.2025 శుక్రవారం దీపాలు వదలడం అలాగే బ్రాహ్మణులకి స్వయంపాకం ఇవ్వడం మంచిది

**సుబ్రహ్మణ్య షష్ఠి** 26.11.2025 బుధవారం సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా ఆ రోజున సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకం పూజలు చేస్తారు ఆసక్తి ఉన్నవారు పూజారిగారిని సంప్రదించండి
16.12.2025 మంగళవారం **ధనుర్మాసం** ప్రారంభం నెలపట్టుట

**మాసశివరాత్రి** 18.12.2025 గురువారం మాసశివరాత్రి సందర్భంగా శివునికి అభిషేకం చేస్తారు
20.12.2025 3 వ శనివారం ఉదయం 11.25 గంటలకు వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక సుప్రభాత సేవ జరుగుతుంది అనంతరం భోజన ప్రసాదం ఏర్పరచినాము భక్తులు అందరూ పాల్గొనవచ్చు.

# TELUGU COMMUNITY ASSOCIATION
# తెలుగు జనసంఘం

(Formerly Andhra Social & Cultural Organisation)
Established 1974. Charity Registration No: 1115907 Religious Worship No. 77711
Andhra Bhavan, 28 St Mary's Street, Preston, Lancashire, PR1 5LN, UK
Tel No. 01772 798512 www.venkateswara.co.uk info@venkateswara.co.uk

**సభ్యులకు గమనిక:** గత 5 సంవత్సరాలుగా కరోనా కారణంగా సభ్యత్వ రుసుమునుతీసుకోవడానికి కమిటీదరుపున ఎవరూ తిరగలేకపోయినాము. కరోనా సమయం తీరినా తిరగడానికి రానందులకు క్షమించవలెను కొందరు భక్తులు ఫోనులు చేసి చెల్లించినారు కొందరు డైరెక్టు గా బేంక్ కి పంపినారు ఇంకా చాలామంది సభ్యులు చెల్లించవలెనని తెలియజేస్తున్నాము. రానున్న కొద్దిరోజుల్లో సభ్యత్వ రుసుము కోసం తిరుగుతాము ఈలోగా చెల్లించేవారికి ధన్యవాదాలు. భక్తులు ఇంటివద్ద వండే ఆహారపదార్ధములు తీసుకురావొద్దని కోరుచున్నాము పండ్లు పువ్వులు మాత్రమే స్వీకరించబడును . ఎవరైనా పలహారం ఇవ్వాలనుకుంటే పూజారిగారికి డబ్బులిస్తే వారు దేవాలయంలోనే వండి మీ పేరున అర్చనచేసి దేవుళ్ళకి సమర్పించి ప్రసాదాలుగా పెడతారు .

ప్రతీనేలా మూడవశనివారం ప్రత్యేక సుప్రభాతసేవ జరిగిన అనతరం భక్తులకు వచ్చినవారికి భోజనాలు పెడుతున్నాము. ఆసక్తిగలవారు ఈ ఆహారానికి అయ్యే ఖర్చుకి మీరు ఇవ్వాలనుకుంటే మీకు కావలసిన నెలని ముందుగానే పూజారిగారికి చెప్పివ్రాయించుకోవలెను.

మన దేవాలయానికి మనమంతా ఇస్తున్న సభ్యత్వ రుసుము 15 సంవత్సరాలనుండి పెంచకుండా వస్తున్నాము 2010 లో బిల్లులకి ఇప్పటిబిల్లుకకి పోల్చి చూస్తే 5 రెట్లు పెరిగినవి అనగా మనం నెలకి 5 పౌండ్లు చొప్పున కడుతున్నాము ఇప్పుడు ఆ 5 ని 8.33 పౌండ్లగా మార్చాలని కమిటీవారంతా నిర్ణయించినారు. 2026 జనవరి నుండి సంవత్సర చందా 60 పౌండ్లను 100 ఫౌండ్లుగా మార్చుతున్నామని మీ సహకారం ఎప్పటిలాగే ఉండాలని కోర్చున్నాము.

మీ అందరి ఆదరాభిమానాలతో మన తెలుగు జనసంఘాన్ని మా వొంతు క్రుషి చేసి నడుపుచున్నాము ఏమైనా పొరపాట్లు జరిగితే పిర్యాదులు మరియు మీ సలహాలను ఈమైలు ద్వారాగానీ వుత్తరంద్వారాగానీ తెలియజేయవలెను.

Email address : info@venkateswara.co.uk సభ్యత్వ రుసుము చాలా మంది చెల్లించినారు, మరచిన సభ్యులు అన్యధా భావించక త్వరలో సభ్యత్వరుసుము పూజారిగారికి చెల్లించి రసీదు తీసుకోవలసినదిగా కోరుచున్నాము. మీ అంధరి ధన సహాయంతోనూ సహకారాలతోనూ మాత్రమే ఈ సంఘాన్ని దేవాలయాన్నీ నడుపుచున్నామని మరొక్కసారి గుర్తు చేస్తున్నాము. మీకు న్యూస్ లెటరు ఈమైలుద్వారా అందుకోదలచినవారు దయవుంచి మీ ఈమైలు ఎడ్రసును పంపించవలెను ఈమార్గం ద్వారా సంఘానికి పోస్టల్ చార్జి తగ్గుతుంది. ఈమైలు చూడనివారు తెలియజేయనవసరంలేదు మీకు యదావిదిగా న్యూస్ లెటరు అందజేస్తాము. పూజల వివరాలకు పూజారిగారిని సంప్రదించవలెను

ప్రతీ నెలా మూడవ శనివారము 11-30నిముషములకు ప్రత్యేక సుప్రభాతసేవ జరుగును . .ప్రతీ శనివారము సాయంత్రము మన దేవాలయంలో భజన జరుగును ఆసక్తి కలవారు పాల్గొనవచ్చును .

ఇట్లు

కార్యనిర్వాహకవర్గం